# విశాల భారతి

తెలుగు దిన పత్రిక


epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 26.10.2024 | 24 క్యారెట్లు 79215.00 | కిలో వెండి 98,030.00 | 31 °C | సంపుటి:3 | సంచిక:17

www.vishalabharati.com





# విశాల భారతి

తెలుగు దిన పత్రిక


## మూసీ మురికి వదిలిస్తాం..

పేదలు, రైతుల బాగు కోసమే ప్రక్షాళన

లక్షలాది మంది జీవన స్థితిగతులు మారతాయి

సీఎం రేవంత్‌రెడ్డిది సాహసోపేతమైన నిర్ణయం

ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే సీఎం పాదయాత్ర

మూసీ ప్రక్షాళనతో మూడు జిల్లాలకు మేలు

దుర్గంధాన్న వదిలించి స్వచ్ఛమైన నీరు పారిస్తాం

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

5 లో






**విశాల భారతి**

**తెలుగు దిన పత్రిక**

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
26.10.2024

24 క్యారెట్లు 79215.00 | కిలో వెండి 98,030.00 | 31 ℃ | సంపుటి:3 | సంచిక:17

www.vishalabharati.com






# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 26.10.2024 | 24 క్యారెట్లు 79215.00 | కిలో వెండి 98,030.00 | 31 ℃ | సంపుటి:3 | సంచిక:17

www.vishalabharati.com




# త్వరలో ఆటమ్ బాంబు పేలబోతోంది

## తప్పు చేసిన బీఆర్ఎస్ నేతలను వదిలిపెట్టం..

- దోచుకున్న వారంతా దోషులుగా నిలబడాల్సిందే
- కేటీఆర్.. పాదయాత్రేనా? మోకాళ్ల యాత్ర చేస్తావా?
- మీకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- తల తాకట్టు పెట్టయినా ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం
- ఎన్ని ఇబ్బందులున్నా రైతు బంధును కొనసాగిస్తాం
- నెలలోగా స్మార్ట్ కార్డులు.. వాటితోనే ప్రజలకు పథకాలు
- కొత్త రెవెన్యూ చట్టం దేశానికే రోల్ మోడల్
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- విధ్వంస పాలనకు చరమగీతం పాడాం:ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

..మిగతా 5 లో

# జైలుకెళ్లేందుకు నేను రెడీ..



## కొన్న భూములకు 118 జీవో ఇష్యూ చేయడమంటి?

- ప్రభుత్వాలు మారొచ్చు.. అధికారులు మారరు కదా?
- గంజాయి, గుడుంబా అమ్మేవాళ్లను పట్టుకునే సోయి లేదు
- పేదలపై దౌర్జన్యమా? - బాధితులకు క్షమాపణ చెప్పి నష్టపరిహారం ఇవ్వాలి
- సీఎం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ స్పందించాలి
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

'రాష్ట్రానికి రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చినందుకే తనపై కేసు పెడతారా.?' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్ వ్యవహారంలో ఒప్పందం కుదరడానికి ముందే నిధులు చెల్లించడం.. నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడంపై విచారణ క్రమంలో ఆయన ఈ అంశంపై స్పందించారు. గురువారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎన్ని కేసులు పెట్టినా.. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. 'రూ. లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చినందుకా? బెంగళూరు కన్నా ఐటీ ఎగుమతులను పెంచినందుకా? ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించినందుకా? ఎందుకు కేసు పెడతావు. నేను జైలుకెళ్లేందుకైనా

..మిగతా 5 లో



# నేడు సీఎం రేవంత్ పాదయాత్ర

- పటిష్ఠ ఏర్పాట్లు చేసిన అధికారులు
- వెయ్యి మంది పోలీసులతో బందోబస్తు
- యాదాద్రి ఆలయం ముస్తాబు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనకు అధికార యంత్రాంగం, పార్టీ నాయత్వం పటిష్ఠ ఏర్పాట్లు చేసింది. సీఎం పాదయాత్ర చేయనున్న

..మిగతా 5 లో






# మూసీ మురికి వదిలిస్తాం..

**విశాలభారతి, యాదాద్రి భువనగిరి బ్యూరో:** మూసీ ప్రక్షాళన ద్వారా లక్షలాది మంది పేదల జీవనస్థితిగతులను మార్చాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మూసీ వెంట పాదయాత్ర చేయనున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా గురువారం నాడు జిల్లా ఇన్ చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా సంగం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా మీడియాతో మట్లాడారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో ఉన్న మూసీ నది రానురాను మురికి కూపంగా మారిపోయిందన్నారు. గడచిన 42 సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వాల్లో పనిచేసిన అనుభవం తనకుందని, మూసీ ప్రక్షాళనకు అన్ని ప్రభుత్వాలు ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డిది సాహసోపేతమైన చర్య అన్నారు. సాగునీటితో పాటు, తాగునీరు అందించడమే కాకుండా, మూసీ పరివాహక ప్రాంతంలోని లక్షలాది పేద ప్రజల జీవన పరిస్థితులను మార్చేందుకు తమ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేపట్టనున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇది కష్టం అయినప్పటికీ, ఇబ్బంది అయినప్పటికి ఖచ్చితంగా మూసీ నదిని ప్రక్షాళన చేస్తామని అన్నారు. మూసీ పరివాహక రైతులు, ప్రజలు, కులవృత్తుల ఈతి బాధలను ప్రత్యక్షంగా తెలుసుకొని వారికి మేలు చేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి తన జన్మదినం రోజు మూసీ వెంట పాదయాత్ర చేపట్టనున్నారని, ఈ కార్యక్రమానికి అందరూ సహకరించి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**మూసీ మురికి వదిలిస్తాం: మంత్రి కోమటిరెడ్డి**

రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు మూసీ నది లక్షలాది మందికి సాగు, తాగునీరు ఇచ్చిందన్నారు. అలాంటిది ఈరోజు మూసీ వెంట నడవలేని పరిస్థితి నెలకొందన్నారు. దుర్గంధంతో ఉన్న మూసీ నదిని శుద్ధి చేసి సాగు, తాగునీరు అందించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. మేనిఫెస్టోలో ఈ విషయాలు తాము పొందుపరచనప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టినరోజున మూసీ నది వెంట పాదయాత్ర చేసి మూసీని శుద్ధీకరణ ద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. మూసీ ప్రక్షాళన ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లా తో పాటు, రంగారెడ్డి, హైదరాబాద్‌జిల్లాల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, అందుకే మూసీ నది శాశ్వత పరిష్కారానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరు మీద 50 వేల కోట్ల రూపాయలు, కాళేశ్వరం పేరు మీద లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేసి ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందన్నారు. కానీ మురికి కూపంగా మారిన మూసీ నది మాత్రం వారికి గుర్తు రాలేదని మండిపడ్డారు.

మంత్రుల వెంట ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, డీఆర్డీఏ నాగిరెడ్డి, డీపీఓ సునంద, రోడ్లు భవనాల శాఖ నల్లగొండ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నేడు సీఎం రేవంత్ పాదయాత్ర

మొదటిపేజీ తరువాయి

ప్రాంతంలో ప్రధాన రోడ్డు నుంచి ధర్మారెడ్డి కాల్వ వరకు మట్టి రోడ్డు ఏర్పాటు చేశారు. మూసీ వంతెనకు ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు. సుమారు వెయ్యి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు రాచకొండ సీపీ తెలిపారు. అదేవిధంగా యాదాద్రిలో ఏర్పాట్లను సీఎం సెక్యూరిటీ వింగ్ ఆఫీసర్ లక్ష్మీకాంత్, కలెక్టర్ హనుమంతరావు, డీసీపీ రాజేష్‌చంద్రతో కలిసి పరిశీలించారు. కొండపైన గల విష్ణు పుష్కరిణి, అఖండ దీపారాధన ప్రాంతాలతో పాటు తూర్పు రాజగోపురం, ప్రధానాలయం, గర్భాలయం, తిరువీధులు, మాడ వీధులు, బస్టాండ్ ప్రాంతాలు, కొండపైన అతిథిగృహం, ప్రెసిడెన్షియల్ సూట్, హెలిపాడ్ స్థలాలను పరిశీలించారు. ఏర్పాట్లపై దేవస్థానం ఈఓ భాస్కర్‌రావు వివరించారు.

# జైలుకెళ్లేందుకు నేను రెడీ..

మొదటిపేజీ తరువాయి

సిద్ధమే. జైల్లో పెడితే యోగా చేసి పాదయాత్రకు సిద్ధపడతాను. రాజ్‌భవన్‌లో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటవుతున్నాయి. నన్ను విచారించేందుకు అనుమతివ్వడం గవర్నర్ విచక్షణపై ఆధారపడి ఉంటుంది. నాపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపడితే ఎదుర్కొంటాను. విశ్వనగరాల సరసన హైదరాబాద్‌ను చేర్చాలనే ఉద్దేశంతోనే ఫార్ములా ఈ కారు రేసింగ్ ఏర్పాటు చేశాం.' అని పేర్కొన్నారు.

**మంచి ఉద్దేశంతోనే..**

'మొట్ట మొదటి కారు రేస్ 1894లో పారిస్‌లో జరిగింది. ఫార్ములా వన్ రేస్ మొదటి రేసు 1946లో ఇటలీలో జరిగింది. ఈ రేస్ నిర్వహించేందుకు దేశాలే పోటీ పడతాయి. ఏపీ సీఎం చంద్రబాబు కూడా 2003లో ఎఫ్1 రేసు హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రయత్నం చేశారు. ఎఫ్ 1 రేసు కోసం 2011లోనే దాదాపు రూ.1700 కోట్లు ఖర్చు చేశారు. రాజీవ్ గాంధీ హయాంలో 1984 ఏషియన్ గేమ్స్, అదే విధంగా కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లో జరిగాయి. దీని కోసం యూపీఏ ప్రభుత్వం రూ.70,600 కోట్లు ఖర్చు చేసింది. ఇదే క్రీడల్లో యూపీఏ ప్రభుత్వం మొత్తానికి భారీగా కుంభకోణం చేసింది. ఎఫ్ 1 రేసు కోసం నేను కూడా ఎంతో ప్రయత్నం చేశాను. కానీ ఇండియాకు వచ్చే ఇంట్రెస్ట్ లేదని వాళ్లు చెప్పారు. ఫార్ములా రేసింగ్‌లో కూడా ఎలక్ట్రిక్ వెహికిల్స్‌తో చేసే రేసింగ్‌ను ఫార్ములా ఈరేస్ అంటారు. ఇది ప్రపంచంలోని అత్యంత గొప్ప నగరాల్లో జరుగుతోంది. ఆ స్థానంలో హైదరాబాద్ చేర్చాలని మేము ఈరేస్ ఇక్కడికి తెచ్చే ప్రయత్నం చేశాం. దీన్ని ఒక రేసింగ్‌గా మాత్రమే చూడలేదు. ఎలక్ట్రిక్ కార్లను ప్రమోట్ చేయాలనుకున్నాం.' అని పేర్కొన్నారు. 'ఫార్ములా ఈరేస్, మొబిలిటీ వీక్ అనే కార్యక్రమం ద్వారా దాదాపు రూ. 2, 500 కోట్లు పెట్టుబడులు తెచ్చాం. నిర్వహణ సంస్థ, హెచ్ఎండీఏ, గ్రీన్‌కో అనే మూడు సంస్థలతో ఒప్పందం చేసుకున్నాం. ప్రభుత్వానికి లాభం వచ్చినప్పటికీ గ్రీన్‌కో సంస్థ మాత్రం తమకు లాభం రాలేదని పక్కకు తప్పుకొంది. దీంతో ఈరేస్ పోకుండా ఉండేందుకు ఆ డబ్బులను మేము ఇద్దామని అర్వింద్ గారికి చెప్పాను. ప్రమోటర్ దొరికే వరకు నేనే భరోసా ఉంటానని చెప్పాను. ప్రభుత్వం తరపున ఆ డబ్బు ఇద్దామని చెప్పాను. హెచ్ఎండీఏకు తెలియకుండా మేము డబ్బులు ఇచ్చామని అంటున్నారు. కానీ హెచ్ఎండీఏకు పూర్తిగా తెలుసు. ఈరేస్‌ను మేము ప్రభుత్వం తరపున కార్యక్రమంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు రూ. 55 కోట్లు ఖర్చు చేశాం. అర్వింద్ కుమార్ గారి తప్పు ఏం లేదు. నేను ఈ మొత్తానికి బాధ్యత తీసుకుంటాను.' అని స్పష్టం చేశారు.







# త్వరలో ఆటమ్ బాంబు పేలబోతోంది

- తప్పు చేసిన బీఆర్ఎస్ నేతలను వదిలిపెట్టం..
- దోచుకున్న వారంతా దోషులుగా నిలబడాల్సిందే
- కేటీఆర్.. పాదయాత్రేనా? మోకాళ్ల యాత్ర చేస్తావా?
- మీకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- తల తాకట్టు పెట్టయినా ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం
- ఎన్ని ఇబ్బందులున్నా రైతు బంధును కొనసాగిస్తాం
- నెలలోగా స్మార్ట్ కార్డులు.. వాటితోనే ప్రజలకు పథకాలు
- కొత్త రెవెన్యూ చట్టం దేశానికే రోల్ మోడల్
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- విధ్వంస పాలనకు చరమగీతం పాడాం
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ గా ప్రమాణం చేస్తున్న తిరుపతిరెడ్డి, బట్టు నాయక్



**విశాలభారతి, మహబూబాబాద్ బ్యూరో:** "తప్పు చేసిన వారికి నాటు బాంబు కాదు.. లక్ష్మీబాంబు కాదు.. ఆటం బాంబు పేలబోతోంది. బీఆర్ఎస్ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని తప్పుల మీద తప్పులు చేసిన వారిని ఉపేక్షించేది లేదు. పేదోడి సొమ్మును సోకుల కోసం, ఆస్తులు పెంచుకోవడం కోసం విదేశాలకు బదిలీ చేస్తే ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబడాల్సి ఉంటుంది. కోట్లాది రూపాయలు ఎవరు ఎవరికి ఇచ్చారో ప్రజలకు చెబుతాం. కేటీఆర్.. పాదయాత్ర చేస్తావో.. మోకాళ్ల యాత్ర చేస్తావో.. త్వరగా నిర్ణయించుకో. తెలంగాణ ప్రజలు మరోసారి నీకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు" అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. దీపావళి తర్వాత పేలుతున్న బాంబులకు ఎందుకు ఉలిక్కి పడుతున్నారు? బాంబులేవి అంటున్న వారికి టపాసుల శబ్దం వినపడడం లేదా? అని ప్రశ్నించారు. తప్పుచేసిన వారిని చట్టం వదిలి పెట్టదని, తాను కానీ.. ముఖ్యమంత్రి కానీ ఎవరి పేరు ప్రకటించ లేదని, తప్పు చేయకపోతే మీకు అంత ఉలిక్కిపాటు ఎందుకని కేటీఆర్‌ను ఉద్దేశించి మంత్రి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో గురువారం పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన హాజరయ్యారు. అనంతరం రాయపర్తి మండలంలోని పెర్కవేడుతో పాటు వర్ధన్నపేటలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు శ్రీరామ రాజ్యం కావాలని కాంగ్రెస్‌ను గెలిపించుకున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు ప్రజా సంక్షేమం కోసమే కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ.. అభివృద్ధి చేస్తుంటే తమను కొందరు బదనాం చేస్తూ.. గుడ్డకాల్చి మీద వేస్తున్నారని విమర్శించారు. తల తాకట్టు పెట్టయినా హామీలన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతు బంధును ఆపబోమని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టారని తెలిపారు. నెల రోజుల్లోగా ఒక్కో కుటుంబానికి ఒక స్మార్ట్ కార్డును అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వాటి ద్వారానే ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.

గ్రామం నడిబొడ్డున గ్రామసభ ఏర్పాటు చేసి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ప్రతీ నియోజకవర్గానికి 3,500 చొప్పున పక్కా గృహాలను మంజూరు చేస్తున్నామని, ఐదేళ్లలో అర్హులైన వారందరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దొరల కోసం తీసుకొచ్చిన ధరణిని నెలలోగా ప్రక్షాళన చేసి.. పేదలకు అండగా నిలుస్తామన్నారు. తెలంగాణ నూతన రెవెన్యూ చట్టం దేశానికే రోల్ మోడల్ కానుందని చెప్పారు. నల్లగొండ జిల్లాలో 6వేల ఎకరాల మేర సర్వే చేస్తే 2వేల ఎకరాల్లో బీఆర్ఎస్ పింకీలు వారి బినామీలకు రిజిస్ట్రేషన్ చేసి, వేల కోట్ల రూపాయల రైతుబంధును కాజేశారని వెల్లడించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వాళ్లు సరెండర్ కావాల్సిందేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెండో రాజధానిగా వరంగల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.

**అన్నదాతలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్‌దే: యశస్విని రెడ్డి**

అన్నదాతలను అన్ని విధాలుగా ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. తొర్రూర్ పట్టణ వ్యవసాయ కమిటీ నూతన చైర్మన్ గా హనుమాండ్ల తిరుపతిరెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేశారు. మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పాలకుర్తిలో తన గెలుపుతో విధ్వంస పాలనకు చరమగీతం పాడానని, తనకు నియోజకవర్గ ప్రజల మద్దతు, రాష్ట్ర నాయకుల మద్దతు ఉందని తెలిపారు. బీఆర్ ఎస్ విధ్వంస పాలన నుండి రాష్ట్రం ఇప్పుడిప్పుడే వికాసం వైపు పయనిస్తోందని తెలిపారు. తొర్రూర్ మార్కెట్ కమిటీ రైతుల అభివృద్ధికి కృషి చేయాలని, రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించి, రైతుల ఆర్థిక అభివృద్ధికి పాటుపడాలని కోరారు, మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి, దళారుల వ్యవస్థ లేకుండా చేస్తానని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు,

**రైతులు రాజుగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు**

చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుబాంధవ సర్కార్ గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచిందన్నారు. తొర్రూర్ వ్యవసాయ కమిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్, వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరికా బలరాం నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా మిత్రులు, రైతులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు.







# వనపర్తి సివిల్ సప్లయ్ అధికారి ఇర్ఫాన్ ను రిలీవ్ చేసిన కలెక్టర్

**వనపర్తి, విశాల భారతి::**

జిల్లా సివిల్ సప్లయ్ అధికారి ఇర్ఫాన్ ను రిలీవ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే గత నెల 30 న ఇక్కడ నుండి బదిలీ అయిన ఇర్ఫాన్ ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ రిలీవ్ కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడే కొనసాగుతుండటంతో బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ బుధవారం వనపర్తిలో ప్రెస్ మీట్ పెట్టి అవినీతి అధికారి ఇర్ఫాన్ ను వెంటనే రిలీవ్ చేయాలనీ లేనిపక్షంలో రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించడంతో స్పందించిన కలెక్టర్ అతనిని వెంటనే రిలీవ్ చేశారు.

## సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి

**ఆమనగల్లు, విశాల భారతి :**

సమగ్ర కుటుంబ సభ్యులు ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములై తమ వివరాలను అధికారులకు తెలియజేయాలని కల్వకుర్తి అసెంబ్లీ జనరల్ సెక్రటరీ అలీమ్ అన్నారు. ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సర్వే కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, సోషల్ మీడియా కన్వీనర్లు మహేష్, నాజర్ మరియు అధికారులు పాల్గొన్నారు.



# అట్రాసిటీ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి

- భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం, విశాలభారతి:**

ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఎస్సీ ఎస్టీ కేసులపై కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షన రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కోణంనేని సాంబశివరావు ఎస్పీ రోహిత్ రాజు ఎస్సీ, ఎస్టీ కమిషనర్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు భారత రాజ్యాంగ చట్టప్రకారం ఉన్నటువంటి హక్కులు సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషి గురించి వివరించారు. పౌర హక్కుల



దినం రోజున కేవలం ఎస్సీ, ఎస్టీ హక్కుల కోసం మాత్రమే కాకుండా వారి సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలలో ప్రథమ ప్రాధాన్యత ఎస్సి ఎస్టీలకు ప్రభుత్వాలు ఇస్తున్నాయని 33 శాతం సబ్సిడీతో వ్యవసాయ ఉద్యానవన శాఖల్లో పథకాలు ఉన్నాయన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఎన్ ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకంతో పాటు వ్యక్తిగత ఆర్థిక అభివృద్ధి కోసం పశువుల పెంపకం, కోళ్ల పెంపకం, లాంటి పథకాలు ఉన్నాయని అధికారులు ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక జిల్లా కోర్టు ఏర్పాటు కోసం సభ్యులు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయం హైకోర్టు పరిధిలో ఉన్నందున జిల్లా జడ్జికి వినతిపత్రం అందిస్తామని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఏ పీ ఓ జనరల్ ఐటీడీఏ డేవిడ్ రాజు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనసూయ, కలెక్టరేట్ ఏవో రమాదేవి, కలెక్టర్ సిపిఓ సంజీవరావు, ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు ఎనుమురి లక్ష్మీబాయి, చింతల రవికుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఇల్లు కాలిపోయిన కుటుంబాలను ఆదుకున్న కలెక్టర్ తేజస్

**సూర్యాపేట, విశాల భారతి**

ఇల్లు కాలిపోయిన కుటుంబాలకు తక్షణమే జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అదుకున్నారు. గురువారం సూర్యాపేట మండలంలోని టేకుమట్లలో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల రెండు ఇల్లు పూర్తిగా కాలిపోయాయి. తెలుసుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ వెంటనే రెండు కుటుంబాలను పిలిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున సహాయం అందిస్తామని తేలిపారు. ఉర్సు బాలరాజు, మహేశ్వరీల కుటుంబాలకు కలెక్టర్ తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు, అలాగే ఇంటికి కావలసిన దుప్పట్లు, బట్టలు, నిత్యవసర సరుకులు వంట సామాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇరిగి కోటేశ్వరి, సభ్యులు ఈశ్వర్ చంద్ర,ఆర్ ఐ గోపి, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యాన్ని పోసి వాహనదారులను ఇబ్బంది పెట్టొద్దు

- రోడ్డు ప్రమాదాల నివారణకు రైతులు బాధ్యత వహించాలి
- జిల్లా రైతులకు ఎస్పీ రావుల గిరిధర్ సూచన

**వనపర్తి, విశాల భారతి::**



రోడ్లపై ధాన్యాన్ని పోసి నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్పలు కనపడక ధాన్యము కుప్పకు ఢీకొని చనిపోయిన సంఘటనలు చాలా చోటు చేసుకున్నాయి. మన జిల్లాలో జరిగి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దని, ప్రమాదాలకు కారణం కావద్దని రైతులను జిల్లా ఎస్పీ రావుల కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ.. రోడ్లపై ధాన్యం పోసి కల్లాలుగా మార్చడం వల్ల వాహనదారులు రాత్రి సమయాలలో గమనించక ప్రమాదాలు జరిగి చనిపోతున్నారు. బావుల దగ్గర ఇండ్ల వద్ద లేదా సొంత పొలాల్లో ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ప్రత్యేకంగా కళ్ళాలను ఏర్పాటు చేసుకోవాలి. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి వాహన దారులకు ఇబ్బంది కలిగించి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని రైతులను కోరారు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని వాహనదారులు వాటిని ఢీకొని చనిపోవడం జరుగుతుంది. రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు విధిగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు రైతులు ప్రజలు సహకరించాలని కోరారు.



# పత్తి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మునుగోడు విశాల భారతి**

మండల కేంద్రంలోని సిసిఐ పత్తి ,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు వసతులు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తొందరగా వడ్లు కొనుగోలు చేయాలని, ఆలస్యం చేయకుండా చూడాలని, ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పత్తి, వరి కొనుగోలు కేంద్రాలలో తేమశాతం నిబంధనల ప్రకారం ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తహసిల్దార్ ఎం నరేందర్, ఇంచార్జ్ ఎంపీడీవో విజయ భాస్కర్, వ్యవసాయ శాఖ అధికారి పద్మజ, సిసిఐ ఇన్చార్జి బాలచంద్ర నింజే, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి రవి, ఆర్ ఐ నాగరాజు ,పిఎసిఎస్ సీఈవో పాలకూరి సుఖేందర్,ఏఈఓ మౌనిక,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,పిఎసిఎస్ సిబ్బంది దుబ్బ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు



# గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

- చెక్పోస్ట్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం, విశాలభారతి:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నారు. భద్రాచలం బ్రిడ్జి వద్ద వాహన తనిఖీల కోసం ఏర్పాటుచేసిన చెక్పోస్ట్ ను గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.24 గంటలు ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. అక్రమార్జనే ధ్యేయంగా కొంతమంది వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా చేస్తూ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు. చెక్ పోస్ట్ లో విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఒరిస్సా,ఛత్తీస్గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మారుమూల అటవీ ప్రాంతాల నుండి భద్రాచలం మీదుగా తెలంగాణలోకి ప్రవేశించకుండా నిషేధిత గంజాయి రవాణాను అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సీఐ సంజీవ్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్,ఎస్సై విజయలక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన వీధి వ్యాపారులు

- ఫుడ్ స్టాల్ తొలగించవద్దని ధర్నా
- పోలీసులు,జిహెచ్ఎంసి కి వ్యతిరేకంగా నినాదాలు

**శేరిలింగంపల్లి - విశాల భారతి**

మాదాపూర్ లో స్ట్రీట్ వెండర్స్ గురువారం ధర్నాకు దిగారు. ఐటీసీ కోహినూర్ సమీపంలోని ఫుట్ పాత్ సెంటర్ పై ఫుడ్ స్టాల్ ను తొలగించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబం కోసం ఫుడ్ బిజినెస్ చేసుకుంటుంటే అడ్డుకోవద్దని ట్రాఫిక్ పోలీసులు,జిహెచ్ఎంసి, అధికారులకు రిక్వెస్ట్ చేశారు. గతంలో కుమారి ఆంటీ కోసం సానుకూలత వ్యక్తం చేసిన అధికారులు తమను అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలా కాలంగా ఇక్కడే ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నామని అయితే జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు తమను తరచూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు.ఇక్కడే ఫుడ్ స్టాల్స్ పెట్టుకున్న కొందరికి కొమ్ముకాస్తున్న అధికారులు తమపై మాత్రం జులుం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు.గతంలో సీఎం రేవంత్ రెడ్డి కుమారీ ఆంటీ విషయంలో అక్కడ ఫుడ్ స్టాల్స్ అన్నిటికీ పర్మిషన్ ఇచ్చారని, కానీ ఇప్పుడు అక్కడ ఉన్న కొన్ని సంస్థలు, జీహెచ్ఎంసీ, పోలీసుల సహాయంతో వాటిని తొలగించారన్నారు. తమకు న్యాయం చేయాలని స్ట్రీట్ వెండర్స్ నిరసన వ్యక్తం చేశారు.




# రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ద్వితీయ స్థానం

**నల్గొండ, విశాలభారతి:**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్న 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టోర్నమెంట్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు ద్వితీయ స్థానం పొందింది. లీగ్, నాకౌట్ పోటీలలో అజేయంగా నిలిచి, ఫైనల్ లో అదిలాబాద్ తో జరిగిన పోటీలో 21 గోల్స్ తేడాతో ద్వితీయ స్థానం సాధించారు. జాతీయ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టుకు నల్లగొండ నుండి ముగ్గురు క్రీడాకారులు విగ్నేష్, మహమ్మద్ మాజ్, వినయ్ జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం రావడం పట్ల స్కూల్ గేమ్స్ సెక్రటరీ దగ్గుపాటి విమల హర్షం వ్యక్తం చేశారు. కోచ్ మేనేజర్లుగా వ్యవహరించిన ఎండి యావర్, ఇమామ్ కరీం లను ప్రశంసించారు.

# ఎన్ ఐఈపిఎ లో ప్రొపెసర్ గా పి.శంకర్

**సికింద్రాబాద్ ,విశాలభారతి:**



ఓయూ లో విద్యా కళశాల విద్యా విభాగంలో అసిస్టెంట్ ప్రొపెసర్ గా పనిచేస్తున్న ప్రొ. పారిపెల్లి శంకర్ అసోసియేట్ ప్రొపెసర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ( NIEPA ) , న్యూఢిల్లీ లో గురువారం జాయిన్ ఐయ్యారు. పారిపెల్లి శంకర్ గతంలో ఓయూ ఔట ట్రెజరర్ గా 2 మార్లు గెలుపొందారు. ఎడ్ సెట్ కో కన్వీనర్ గా 3సార్లు సేవాలు అందజేశారు. శాతవాహన , మహాత్మాగాంధీ , పాలమూరు, తెలంగాణ యూనివర్సిటీ లకు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా విశేష సేవాలు అందజేశారు. ప్రస్తుతానికి ఎన్ సి టి ఈ ఎస్ ఆర్ సి మెంబర్ గా ప్రస్తుతం కొనసాగుతున్నారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 50 లక్షల రూపాయల సొంత నిధులతో సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఛట్ పూజ ఉపవాస దీక్షలు ప్రారంభం

**పటాన్ చెరు,విశాలభారతి**



పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపైన 50 లక్షల రూపాయల సొంత నిధులతో సూర్య భగవానుడు దేవాలయం నిర్మించబోతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజ సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపైన ఏర్పాటు చేసిన ఛట్ పూజ ఉపవాస దీక్షల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా పటాన్ చెరు నియోజకవర్గం నిలుస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో నివసిస్తున్న ఉత్తర భారతీయుల సంక్షేమానికి, ఆర్థిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తగు ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం ఉదయం 07:30 గంటలకు సూర్య భగవానుడి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు అఫ్జల్, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ కులాల రిజర్వేషన్ అమలు చేయాలి

- షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్
- తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత




**మణుగూరు, విశాలభారతి:** ఎస్సీ కులాల రిజర్వేషన్ అమలు చేయాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ అన్నారు. గురువారం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. మణుగూరు పట్టణ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి, కొమరం భీం విగ్రహాలకు బొమ్మెర శ్రీనివాస్ పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలగించిన ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల స్థానిక రిజర్వేషన్లు తిరిగి అమలు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సీ కులాల జనాభా పెరిగి నందున ఎస్సీ రిజర్వేషన్ 20 శాతం పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల జడ్పిటిసి ఎంపిటిసి రిజర్వేషన్ తొలగించడం వల్ల తీరని అన్యాయం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టి పెట్టి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నూతన రెవెన్యూ చట్టం తీసుకురావడం వల్ల ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల రైతులకు పంట రుణాలు పొందే అవకాశం పోయిందని అన్నారు. నూతన పంచాయతీ రాజ్ చట్టం తీసుకురావడం వల్ల జెడ్పిటిసి, ఎంపీటీసీ రిజర్వేషన్లు కోల్పోయినారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలను ప్రజాపాలన ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్, జిమ్మిడి సడలమ్మ, మహిళ జిల్లా కన్వీనర్ నీలంపార్వతి, రాష్ట్ర నాయకులు కండే రాములు, ఇనుముల వెంకటేశ్వర్లు, నైనారపు నాగేశ్వరరావు, బోయిల్ల నరసింహారావు, సింగరేణి ఉద్యోగుల సంఘం కాజీపేట కృష్ణ, ఎస్సీ ఎస్టీ వైస్ ప్రెసిడెంట్ శనిగారపు కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామ్మూర్తి పాల్గొన్నారు.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
08.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




vishalabharathi Telugu Daily

## ప్రజలకు అండ.. సీఎం రిలీఫ్ ఫండ్



**వనపర్తి, విశాల భారతి:** సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు అండగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆయన తన నివాసం లో ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను వనపర్తి పట్టణానికి చెందిన లబ్ధిదారులు బాల గౌడ్,రాజేశ్వర్,చిలుక బాలస్వామిలకు అందజేసారు.ఈ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి,మత్స్య కారుల సంఘం జిల్లా అధ్యక్షుడు యాదయ్య, చీర్ల జనార్ధన్, రాగి వేణు, అబ్దుల్లా, వెంకటేష్ పాల్గొన్నారు.







# కూలగణన సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- సర్వేకు పూర్తిగా ప్రజలందరూ సహకరించాలి
- షాపింగ్ కాంప్లెక్స్, షాపింగ్ మాల్స్ పార్కింగ్ తప్పనిసరి
- ట్రేడ్ లైసెన్స్ లేని వారిపై చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి, విశాల భారతి::** అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని 31వ వార్డ్ కేడీఆర్ నగర్ లో పర్యటించిన కలెక్టర్, ఎన్యుమరేటర్లు సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ.. సమగ్రమైన వివరాలతో ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను చేయాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. స్టిక్కర్లు, ఇళ్ల జాబితాలో నంబర్లు సరిగా వేయాలని చెప్పారు. అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ సర్వే ప్రక్రియను కొనసాగించాలన్నారు. ప్రజలు కూడా సర్వే కోసం వచ్చే సిబ్బందికి సహకరించాలని చెప్పారు.

**షాపింగ్ మాల్స్ కు పార్కింగ్ తప్పనిసరి:** జిల్లా కేంద్రంలోని షాపింగ్ మాల్స్ లో పార్కింగ్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ దిశగా మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా మునిసిపల్ ట్రేడ్ లైసెన్స్ లు కూడా తనిఖీ చేయాలని లేని పక్షంలో నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. తహసీల్దార్ రమేష్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మునిసిపల్ ఛైర్మన్ పుట్టపాకుల మహేష్, ఎన్యుమరేటర్లు, సర్వే సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## జాతీయ స్థాయి కరాటే పోటీలకు విద్యార్థిని అద్వైత ఎంపిక

**కరీంనగర్, విశాల భారతి** సంగారెడ్డిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ కరాటే పోటీలలో అండర్ 14 మహిళల 22కేజీ విభాగంలో గుండి గోపాలరావుపేట అక్షర హై స్కూల్ కి చెందిన విద్యార్థిని కమటం అద్వైత స్వర్ణ పథకం సాధించి 11నుండి 17వరకు పంజాబ్ లో లూథియానా జరగబోయే జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపిక అయ్యారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ వేణుగోపాల్, కరీంనగర్ డిస్టిక్ కియో జనరల్ సెక్రెటరీ కరాటే మాస్టర్ ఇంటర్ నేషనల్ బ్లాక్ బెల్ట్ డిప్లమా డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్,అక్షర హై స్కూల్ ప్రిన్సిపాల్ మినుకుల మునీందర్ సుంకె రాజు,రమేష్ ,భాను తేజ,రవి తేజ అన్వేష ఉపాధ్యాయుల బృందం అభినందించారు.



# విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**ధర్పల్లి, విశాల భారతి:** జిల్లా పరిధిలో గల హెచ్.టి, ఎల్.టి వినియోగదారులకు విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి విద్యుత్ ఫోరం ( సి.జి.ఆర్.ఎఫ్ II) నిజామాబాద్ సంస్థ వారు ధర్పల్లి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను జిల్లా చైర్మన్ నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమ వద్ద ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదుదారులు లిఖితపూర్వకంగా గాని, పోస్టుల పోస్టు ద్వారా గాని, వ్యక్తిగతంగా గాని లేదా వాట్సప్ నెంబర్: 8333923841 , ఈమెయిల్ ఐడి: cgrf2nizamabad@gmail.com ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సమస్య ఎటువంటిదైనా విద్యుత్ మీటర్ సమస్యలు, ఎక్కువ బిల్లు వచ్చుట,కొత్త సర్వీసులు,విద్యుత్ బిల్లులో పేరు మార్చుట,ఎల్ టి కేటగిరి మార్చుట ఫేస్ మార్చుట విద్యుత్ సంబందించిన ఏ ఇతర సమస్యలు ఉన్న త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తామని అలాగే ఎల్లవేళలా వ్యవసాయపరంగా, గృహోపకర విద్యుత్ ఇబ్బందులు ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పినపాక ప్రభుత్వ వైద్యశాలలో ఆకస్మిక తనిఖీలు

- డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఆర్ పి చైతన్య
- డాక్టర్ దుర్గ భవాని

**పినపాక, విశాలభారతి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో గురువారం డిప్యూటీ డిఎమ్ హెచ్ ఓ డాక్టర్ ఆర్పీ చైతన్య ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్య సంరక్షణ సౌకర్యాలు రోగులకు అవసరమైన సేవల లభ్యతను పరిశీలించారు. ఆయన పీహెచ్ సి పినపాక ఆసుపత్రిని ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను స్పాట్ అసెస్మెంట్ తీసుకున్నారు. ఆయన ఆసుపత్రిలోని , వార్డులు, మందులు ఆస్పత్రిలో పరికరాలు ఇతర విభాగాలను పరిశీలించి, వాటి శుభ్రతతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న ఇతర సౌకర్యాలను ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు, ఇతర హెల్త్ అసిస్టెంట్లు సిబ్బందితో మాట్లాడుతూ, ముఖ్యంగా ఆసుపత్రిలోని అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు చికిత్స నాణ్యమైన వైద్యం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. చికిత్స పొందుతున్న రోగులతో కూడా సంభాషించి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందించబడిన ఆరోగ్య సంరక్షణ సేవల గురించి వారి నుండి స్పాట్ ఫీడ్బ్యాక్ తీసుకున్నారు.



# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

- శివాలయంలో మార్మోగుతున్న అయ్యప్ప స్వామి నామస్మరణ
- గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్
- నిత్య అన్న ప్రసాద భిక్ష కార్యక్రమం

**ఆమనగల్లు, విశాల భారతి :** ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, మానవుడు దైవానుగ్రహం కోసం పరితపించాలని కేరళకు చెందిన గురుస్వామి చంద్రమోహన్ నాయర్ అన్నారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంలోని శివాలయ ఆవరణలో అయ్యప్ప మాల ధరించిన స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఆ ఆవరణ అంతా మాలధారణ స్వాములతో అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్, కడ్తాల సింగల్ విండో చైర్మన్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిత్య అన్న ప్రసాద భిక్ష కార్యక్రమాన్ని స్వాములతో కలిసి ప్రారంభించారు. ప్రతి మానవుడు పాప పనులకు దూరంగా ఉంటూ.. భక్తి భావం పెంపొందించుకోవాలని సూచించారు. గత 8 సంవత్సరాలుగా గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అయ్యప్ప మాలధరణ స్వాములే కాకుండా ఆంజనేయ ఇతర మాల ధరించిన స్వాములకు నిత్య అన్న ప్రసాద బిక్ష కార్యక్రమాన్ని డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ శ్రీకారం చుట్టారన్నారు. నవంబర్ 7 నుంచి ప్రారంభమైన నిత్య అన్న ప్రసాద భిక్ష కార్యక్రమం 60 రోజుల పాటు దిగ్విజయంగా కొనసాగించేందుకు గంప లక్ష్మయ్య ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ గుప్తా ముందుకు వచ్చారని తెలిపారు. ప్రతిరోజు వివిధ మాల ధారణ స్వాముల కోసం బిక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేసి ఆశీర్వదించాలన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ గురుస్వామి, ధనరాజ్ గురుస్వామి, గురు స్వాములు భీముడు, సైదులు, బిక్కు, రాజు, శ్రీశైలం, మల్లేష్, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

- కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి
- వరి ధాన్యానికి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకే ఇవ్వాలి
- మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి , విశాల భారతి::** మండలంలోని నాచహలీ, సవాయిగూడెం, పెద్దగూడెం, చిమన గుంటపల్లి పలు గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలంగా కష్టపడి శ్రమించి పండించిన పంటకు మద్దతుల కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గరిష్ట ధరను నిర్ణయించిందని అలాగే సన్నలకు కూడా బోనస్గా 500 రూపాయలు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఐకెపి, వ్యవసాయ పరపతి సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అలాగే తూకం కమిషన్లను, కవర్లు, గన్ని బ్యాగులు వంటివి అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఆగుపోగు సురేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా.. పలు సేవా కార్యక్రమాలు

**కల్వకుర్తి విశాల భారతి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆమనగలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, పిఆర్ఓ పాష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ లైన్స్ క్లబ్ ఏరియా లీడర్ నరేందర్ రెడ్డి సూచనల మేరకు రక్తదాన శిబిరం, లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, కాంగ్రెస్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో ఆమనగల్లు లోని శ్రీ లక్ష్మీ గార్డెన్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి, క్లబ్ పి ఆర్ ఓ పాష తెలిపారు. కడ్తాలలో ఎల్సీ ఐఎఫ్ కోఆర్డినేటర్ మాజీ గవర్నర్ జి. చెన్నకిషన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం.. ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు, కల్వకుర్తిలో లయన్ డయాగ్నిక్ సెంటర్లో లయన్ ల్యాబ్ టెక్నీషియన్ సంపత్ ఆధ్వర్యంలో ఉచిత మధుమోహ (షుగర్) పరీక్షలు నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ తెలిపింది. లైన్స్ క్లబ్ సభ్యులు, రేవంత్ రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మారెడ్డి, పాష తెలిపారు.



# ఎంబిబిఎస్ విద్యార్థికి బాలాజీ సింగ్ ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, విశాల భారతి** కల్వకుర్తి పట్టణంలోని బలరాం నగర్ కాలనీకి చెందిన ఎట్టి సాయి కిరణ్ ఎంబిబిఎస్ లో సీటు సాధించారు. సాయికిరణ్ ఆర్థిక పరిస్థితుల వల్ల ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొన్న తెలంగాణ ఉద్యమ నాయకుడు.. మాజీ జడ్పీ వైస్ చైర్మన్, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ సాయి కిరణ్ కు రూ. 25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. దీంతో పాటు సాయి కిరణ్ హాస్టల్ వసతు కల్పిస్తూ ఐదు సంవత్సరాల వరకు తమదే బాధ్యత అని, తల్లిదండ్రులకు అధైర్య పడొద్దని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ మక్బూల్, కౌన్సిలర్ బాలు, బ్లాక్ కాంగ్రెస్ బీసీ విభాగం అధ్యక్షులు గోపాల్, ఉపాధ్యక్షులు సైదులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ఎస్సీ విభాగం అధ్యక్షులు పరుశపాకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
08.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శేరిలింగంపల్లి - విశాల భారతి

మదీనాగుడ లోని 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం మరమ్మత్తుల కారణంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3:30గంటల వరకు విద్యుత్ సరఫర నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు జయప్రకాష్ నారాయణ్ నగర్, నాగార్జున ఎన్ క్లేవ్, మియాపూర్ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని వినియోగదారులు సహరరించగలరని తెలిపారు.



## మన్సూరాబాద్ అభివృద్ధి, రోడ్డు విస్తరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.

ఎల్బీనగర్ ,విశాలభారతి: మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్, వివేకనంద మార్క్ సహారా రోడ్డు మార్గంలో & వివేకానంద నగర్ కాలనీలోని స్థానిక సమస్యలను పాదయాత్ర ద్వారా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి విజ్ఞప్తి మేరకు ఎల్బీనగర్ జోన్, జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ IAS తో పాటు పరిశీలించి అభివృద్ధి, సమస్యలపై విషయాలను వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిగ్ బజార్ రోడ్డు నుండి సుష్మా వరకు రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా రోడ్డు విస్తరణ పనులను త్వరగా చేపట్టాలని కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి జోనల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. బిగ్ బజార్ నుండి సుష్మా వరకు రోడ్ ఎన్ క్రోచ్ అయ్యి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని వ్యాపారాలకు సంబంధించిన డబ్బాలు, బోర్డులు, రాంపులను తొలగించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ని ఆయన కోరారు.గత 15 సంవత్సరాల నుండి ఇప్పటివరకు అప్పటి శానిటేషన్ సంఖ్య సిబ్బంది మాత్రమే ఉన్నారని రోజు రోజుకు కాలనీలు, పెరుగుతున్నాయని అన్ని ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెంటనే శానిటేషన్ సిబ్బందిని పెంచేలా ప్రత్యేక ప్రణాళికలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, వివేకానంద నగర్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# వైద్య వ్యవస్థలో నమ్మకమే ముఖ్యం

- కొందరి దుష్ప్రచారాల వల్ల మెడికల్ వ్యవస్థపై జనాలకు అపనమ్మకం
- అలాంటి ప్రచారం సరైంది కాదని ఖండించిన మెడికవర్ వైద్యులు
- లివర్ డ్యామేజ్, ఆర్గాన్స్ ఫెయిల్యూర్ తోనే నాగ ప్రియ మృతి
- ఠాగూర్ సినిమా తరహా ఘటన అంటూ వచ్చిన ప్రచారాన్ని ఖండించిన మెడికవర్ హాస్పిటల్స్
- వైద్యసేవలను నిర్వీర్యం చేసేలా వచ్చిన వార్తలను తీవ్రంగా తప్పుబట్టిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు

`శేరిలింగంపల్లి,విశాలభారతి: వైద్యంలో నమ్మకమే ముఖ్యమని,డాక్టర్లపై నమ్మకం ఉంటేనే పేషెంట్ ను బాగుచేయగలమన్నారు. ప్రజలకు తప్పుడు సమాచారం



ఇవ్వడం వల్ల డాక్టర్లు సరైన ప్రాక్టీస్ చేయలేరని అన్నారు. కొందరి వల్ల మెడికల్ వ్యవస్థపై జనాలకు నమ్మకం పోతుందని, అలాంటి ప్రచారం సరైనది కాదని మెడికవర్ వైద్యులు గురువారం విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదాపూర్ మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన జూనియర్ డాక్టర్ నాగ ప్రియ (28) మృతిపై మెడికవర్ ఆస్పత్రి వైద్యులు వివరణ ఇచ్చారు. ఠాగూర్ సినిమాను తలపించేలా మెడికవర్ ఆస్పత్రి లో డెడ్ బాడీ కి చికిత్స, బాధితుల వద్ద నుంచి డబ్బులు తీసుకుని మృతదేహాన్ని అప్పగించారంటూ పలు మీడియాలో వచ్చిన కథనాలను మెడికవర్ వైద్యులు, మేనేజ్మెంట్ ఖండించారు. నాగ ప్రియ ఫుడ్ పాయిజన్ తో ఆమెకు దగ్గరలోని ఆస్పత్రిలో చికిత్స పొందారని,అక్కడ ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఓ పెద్ద ఆస్పత్రికి తరలించారని అన్నారు. అక్కడి నుండి ఓ వైద్యుడి రిఫరెన్స్ ద్వారా మా వద్దకు వచ్చారని, అప్పటికే ఆమె పరిస్థితి విషమంగా ఉందని, ఆమె బ్రతుకెందుకు కేవలం 20 శాతం మాత్రమే అవకాశం ఉందని తెలిపారు.అయితే వైద్యులుగా ప్రతీ పేషెంట్ ను బతికించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని అందులో భాగంగానే నాగ లక్ష్మిని ఆస్పత్రి లో చేర్చుకున్నామని డాక్టర్లు తెలిపారు.ఆమె పరిస్థితిపై వారి కుటుంబ సభ్యులతో మాట్లాడమని ఆమెకు ప్లాస్మా ఛేంజ్ చేయాల్సి ఉందని వారికి తెలియజేశామన్నారు.మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడిన తర్వాతనే ఆమెకు సరైన వైద్య సేవలు అందించామన్నారు.కానీ అప్పటికే ఆమె లివర్ ఫంక్షన్ పాడైందని,అలాగే మల్టీ ఫుల్ ఆర్గాన్స్ ఫెయిల్ అయ్యాయని అందువల్లనే ఆమె మృతి చెందారని అన్నారు. అయితే తాము డబ్బుల కోసం పేషెంట్స్ బంధువులను ఎలాంటి ఇబ్బందులు పెట్టలేదని,అలాగే చనిపోయాక ఆమెకు ఎలాంటి వైద్యం అందించలేదని మెడికవర్ వైద్యులు స్పష్టం చేశారు.కానీ కొందరు కావాలనే ఠాగూర్ సినిమా సిండ్రోమ్ సృష్టించి తమపై ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. దయచేసి ఇలాంటి రూమర్స్ క్రియేట్ చేసి వైద్యుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయకండిని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ రెడ్డి, డాక్టర్ సతీష్ కైలాశం, డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, డాక్టర్ ఉమాపతి, డాక్టర్ మితిలేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇనుగుర్తిలో "చెకుముకి" పరీక్ష విజయవంతం

- పరీక్ష ప్రారంభించిన ఇనుగుర్తి ఎంఈవో రూపారాణి
- ఇనుగుర్తి, కోమటిపల్లి, చిన్నముప్పారం, గురుకుల పాఠశాలల్లో పరీక్ష వ్రాసిన విద్యార్థులు
- ఈనెల 21న జరగనున్న మండల స్థాయి పరీక్ష

`ఇనుగుర్తి, విశాలభారతి: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ సంబరాలు2024 లో భాగంగి పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను ఇనుగుర్తి మండలంలోని పలు గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో జనవిజ్ఞాన వేదిక ఇనుగుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పరీక్షకు ఎంఈవో జె. రూపారాణి ముఖ్య అతిథిగా హాజరై పరీక్షపత్రాలను ఆవిష్కరించి విద్యార్థులకు అందజేశారు. సైన్స్ పరిజ్ఞానం పెంపొందించేందుకు జేవీవీ వారు చేస్తున్న కృషిని అభినందనలు తెలిపారు. అనంతరం జేవీవీ ప్రతినిధులు మండల పరిధిలోని కోమటిపల్లి, చిన్నముప్పారం ప్రభుత్వ పాఠశాలలు మరియు ఇనుగుర్తి ఎస్సీ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి సందర్శించి పరీక్ష సరళిని పరిశీలించారు. ప్రతీ స్కూల్ నుండి 8, 9, 10వ తరగతుల నుండి ముగ్గురి చొప్పున ఎంపిక చేసి ఈనెల 21వ తేదీన జరగనున్న మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ఇనుగుర్తి మండల అధ్యక్షుడు దార్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శి పొన్నం కవిత, గౌరవ అధ్యక్షులు చిన్నాల కట్టయ్య, గంజి వీరేందర్ రెడ్డి, చెకుముకి కన్వీనర్ వెనన గండ్ల చంద్రమోహన్, ఉపాధ్యక్షులు ఆది చందు, మల్లం అజయ్, అమ్మ యాకయ్య, ఎం. ప్రవీణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు జి. జయశ్రీ, శ్రీనివాస్, రవీందర్, ఇనుగుర్తి గ్రామ ప్రముఖులు తాటిపాముల మృత్యుంజయ్, సమతా కన్వీనర్ సామల స్వప్న, జి. రవీందర్, అన్ని పాఠశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.



## కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.61.50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పటాన్ చెరు,విశాలభారతి: డివిజన్ల పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్, శ్రీ సాయి నగర్ కాలనీలలో 61.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్ల పనులకు స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిహెచ్ఎంసి పరిధిలోని మూడు డివిజన్ల పరిధిలో సిసి రోడ్లు, యుజిడిల నిర్మాణానికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నాయని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలేష్ యాదవ్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ హామీలు అమలు చేయకపోతే ప్రజా ఆగ్రహం తప్పదు

- సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

సూర్యాపేట, విశాల భారతి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో చేసిన అప్రజాస్వామిక విధానాలను విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. తాము అధికారంలోకి వస్తే గడీల పాలన ఉండదని ప్రజా పాలన ఉంటుందని చెప్పిన రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న నేటికీ ప్రజానీకానికి ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదన్నారు. తక్షణమే రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రానున్న రోజుల్లో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. హైదరాబాదులో హైడ్రా పేరుతో హడావుడి చేస్తూ ఆ పేరుతో అవినీతి అక్రమాలకు తెరలేపేరని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. హైడ్రాలో ఇల్లు కోల్పోతున్న పేదలకు నష్ట పరిహారంతో పాటు పునర్వాసం కల్పించిన తర్వాతనే పేదల ఇళ్లను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలందరికీఇవ్వాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయడం సమంజసం కాదన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికిఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనిఅన్నారు. ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ప్రభుత్వమే కొనుగోలు ఇండ్లు నిర్మించాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి రావాలని బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు గోటికాడి నక్కలాగా చూస్తున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని 10 వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా విశాల ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. గ్రామస్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర మహాసభలు పూర్తిచేసి మహాసభల అనంతరం ప్రజా పోరాటాలకు శ్రీకారం చుడుతామన్నారు. రాష్ట్రంలోకాంగ్రెస్, బిజెపి, బి ఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా వామపక్షాలు ఎదగడం ఖాయమన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిత్య అవసర వస్తువుల ధరలను పెంచిపేద,మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అధిక ధరలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ (ఎం )జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుకోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, సిపిఐ (ఎం )జిల్లా కమిటీ సభ్యులుఎల్లూరి గోవింద్, వేల్పుల వెంకన్న,జిల్లపల్లి నరసింహారావు, దండ వెంకటరెడ్డి, పులుసు సత్యం,చిన్నపంగా నరసయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, సిపిఐ (ఎం) పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కన్న కొడుకుని కిరాతకంగా హత్యా చేసిన తండ్రి

ఆమనగల్లు, విశాల భారతి : కన్న కొడుకును మరో కొడుకుతో కలిసి తండ్రి కిరాతకంగా హత్య చేసిన సంఘటన మాడ్గుల్ మండలం గుడి తండాలో జరిగినది. సీఐ జగదీష్ కథనం ప్రకారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మాడ్గుల్ మండలం గుడి తాండకు చెందిన లక్ష్మణ్ కు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కాగా వారి కుటుంబం కుమారులు నరేష్, సురేష్ లతో గత 40 ఏళ్లుగా హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. దసరా పండుగ కోసం అక్టోబర్ 11న తండాకు వచ్చిన వారు 13వ తేదీ రాత్రి తండ్రి లక్ష్మణ్ పెద్ద కొడుకు నరేష్ లు ఇద్దరు కలిసి మద్యం మత్తులో నిద్రిస్తున్న చిన్న కొడుకు సురేష్(27) పై కత్తితో దాడి చేసి చంపివేసినట్లు ఆయన వివరించారు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహా



న్ని ఆటోలో తీసుకెళ్లి వారి సొంత పొలంలో పూడ్చివేసి హైదరాబాద్ వెళ్ళినట్లు ఆయన చెప్పారు. ఈ మేరకు గురువారం సాయంత్రం నిందితులిద్దరూ పోలీస్ స్టేషన్ లో లొంగిపోవడంతో సంఘటన వెలుగులోకి వచ్చినట్లు ఆయన తెలిపారు. హత్యకు ఆస్తి గొడవలు, గతంలో జరిగిన కొట్లాటలు కారణంగా తెలుస్తుందని చెప్పారు. సంఘటనపై కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.



## సమగ్ర సర్వేను పర్యవేక్షించిన ఎమ్మెల్యే

మణుగూరు, విశాలభారతి: మండలంలోని బాయి కూనవరం గ్రామంలో ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు గురువారం సమగ్ర కుటుంబ సర్వేనీ పర్యవేక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను వివరాలను అడిగి తెలుసుకుని వారి ఇంటికి స్టిక్కర్ అంటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సారధ్యంలో రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే ఆలోచన నుంచి వచ్చిందే కుల గణన అని అన్నారు. కుల గణన ద్వారా ప్రభుత్వాల ద్వారా ఎవరికి సంక్షేమ పథకాలు అందలేదు అనేది సామాజిక న్యాయం ఉద్దేశం అని సామాజికంగాnఆర్థికంగా రాజకీయంగా విద్యాపరంగా ఉపాధి పరంగా ఎవరు వెనుకంజ ముందంజలో ఉన్నారు అనేది ఈ సర్వే యొక్క ఉద్దేశమని తెలిపారు. ఈ సర్వే 5 తారీకు రాహుల్ గాంధీ తెలంగాణ విచ్చేసి వారి మాటల్లో భారతదేశానికి ఇదే స్ఫూర్తిని రాబోయే రోజుల్లో భారతదేశం కూడా ప్రధాన కార్యక్రమం చేపడతామని కులాల వారి జీవన విధానం ఏంటి ఆర్థిక స్థోమత ఏంటి అని తెలుసుకోవడానికి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
శుక్రవారం, 08.11.2024 హైదరాబాద్


cinema updates

# సినిమా బాగుందని చెప్పడం అదృష్టంగా భావిస్తున్నాను




'మహానటి', 'సీతారామం' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ తెలుగులో నటించిన హ్యాట్రిక్ చిత్రం 'లక్కీ భాస్కర్'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య 'లక్కీ భాస్కర్' చిత్రాన్ని నిర్మించారు. ప్రతిభగల దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయిక. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీత దర్శకుడు. దీపావళి కానుకగా థియేటర్లలో అడుగుపెట్టిన 'లక్కీ భాస్కర్', అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ సంచలన వసూళ్లతో దూసుకుపోతోంది. 'సార్' వంటి ఘన విజయం తర్వాత వెంకీ అట్లూరి-సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కాంబినేషన్ లో వరుసగా మరో బ్లాక్ బస్టర్ నమోదైంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన దర్శకుడు వెంకీ అట్లూరి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**'లక్కీ భాస్కర్' విజయం ఎలాంటి సంతృప్తిని ఇచ్చింది?**

చాలా చాలా సంతృప్తిని ఇచ్చింది. అందరూ కథ విని బాగుంది అన్నారు. కొందరు మాత్రం కథ బాగుంది కానీ, కమర్షియల్ గా వర్కౌట్ అవుతుందా అనే సందేహం వ్యక్తం చేశారు. అలాంటి సమయంలో సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ నాకు చాలా కాన్ఫిడెన్స్ ఇచ్చారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు చేరువ అవుతుందని భరోసా ఇచ్చారు. నా మొదటి సినిమా 'తొలి ప్రేమ' విజయం సాధించినప్పటికీ, ఒక ఐదు శాతం మంది ప్రేమకథే కదా అన్నట్టుగా కాస్త నెగటివ్ గా మాట్లాడారు. కానీ 'లక్కీ భాస్కర్'కి మాత్రం ఒక్క శాతం కూడా అలాంటి నెగటివ్ స్పందన రాలేదు. ప్రీమియర్ల నుంచే అన్ని చోట్లా పాజిటివ్ టాక్ వచ్చింది. ప్రేక్షకులు, రివ్యూ రైటర్లు అందరూ సినిమా బాగుంది అన్నారు. ఒక సినిమాని ఇలా చూసిన వారందరూ బాగుందని చెప్పడం నిజంగా గొప్ప విషయం. అదృష్టంగా భావిస్తున్నాను.

**సినిమాలో ఫలానా సన్నివేశం బాగుందనో లేదా ఫస్ట్ హాఫ్ బాగాందనో, సెకండాఫ్ బాగుందనో అంటారు. కానీ లక్కీ భాస్కర్ విషయంలో మాత్రం అందరూ సినిమా మొత్తం బాగుంది అనడం ఎలా అనిపించింది?**

నేను సాధారణ ప్రేక్షకులతో కలిసి సినిమా చూసినప్పుడు.. ప్రతి సన్నివేశానికి, ప్రతి సంభాషణకి వారి నుంచి వచ్చిన స్పందన చూసి చాలా చాలా సంతోషం కలిగింది. కొన్ని సంభాషణలు అప్పటికప్పుడు చిత్రీకరణ సమయంలో రాయడం జరిగింది. వాటికి కూడా ప్రేక్షకుల నుంచి ఊహించని స్పందన లభించింది.

**కథ విన్న తర్వాత దుల్కర్ మొదటి స్పందన ఏంటి?**

ఫస్ట్ హాఫ్ వినగానే ఈ సినిమా నేను చేస్తున్నాను అని దుల్కర్ చెప్పారు. షూటింగ్ ఎప్పుడు అనుకుంటున్నారు? ఎన్నిరోజుల డేట్స్ కావాలి? అని అడిగారు. 'లక్కీ భాస్కర్' విజయం సాధిస్తుందని దుల్కర్ బలంగా నమ్మారు.

**సెట్ లో దుల్కర్ ఎలా ఉండేవారు?**

సినిమా సెట్ లో హీరోనే మెయిన్ పిల్లర్. హీరో డల్ గా ఉంటే సెట్ మొత్తం డల్ గా ఉంటుంది. దుల్కర్ ఉదయం రావడమే ఫుల్ ఎనర్జీతో వచ్చేవారు. ఆయన ఈ కథని నమ్మడం వల్ల, సెట్ లో అంత సంతోషంగా ఉండటం వల్లే ఇంతమంచి అవుట్ పుట్ వచ్చింది. సన్నివేశాలు, సంభాషణలు చదివి బాగున్నాయని అభినందించే వారు. దాని వల్ల మరింత ఉత్సాహంగా ఇంకా మెరుగ్గా రాసేవాడిని.

**నాగవంశీ విడుదలకు ముందు ఇందులో తప్పు చూపిస్తే పార్టీ ఇస్తా అన్నారు కదా.. మొదటి నుంచి ఆయన అంతే నమ్మకంతో ఉన్నారా?**

మొదట కథ రాసుకున్నప్పుడు ఇంత భారీ సినిమా అవుతుందని నేను అనుకోలేదు. నిజమైన లొకేషన్స్ లో షూటింగ్ చేసి, తక్కువ బడ్జెట్ లో పూర్తి చేయొచ్చనే ఆలోచనలో ఉన్నాను. కానీ వంశీ ఈ కథని ఎంతో నమ్మారు. కథకి తగ్గ భారీతనం తీసుకురావడం కోసం సెట్లు వేయాలని నిర్ణయించారు. కథని అంతలా నమ్మారు కాబట్టే వంశీ ఎక్కడా రాజీ పడకుండా సినిమాని భారీ స్థాయిలో నిర్మించారు.

## కుటుంబ సమేతంగా చూడదగ్గ 'జాతర'




సతీష్ బాబు రాటకొండ హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహించిన సినిమా 'జాతర'. దీయా రాజ్ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రాన్ని గల్లా మంజునాథ్ సమర్పణలో మూవీటెక్ ఎల్ఎల్‌సితో కలిసి రాధాకృష్ణ ప్రొడక్షన్ కంపెనీ పతాకంపై రాధాకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి నిర్మించారు. ఇంత వరకు ఎవ్వరూ టచ్ చేయని పాయింట్ తో రగ్డ్‌గా, ఇంటెన్స్ డ్రామాతో 'జాతర' తెరకెక్కింది. చిత్తూరు జిల్లా బ్యాక్ డ్రాప్‌లో జరిగే జాతర నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా ఈ నెల 8న థియేటర్లలోకి రాబోతోంది. ఈ క్రమంలో నిర్మాత శివ శంకర్ రెడ్డి చిత్ర విశేషాలను మీడియాతో పంచుకున్నారు. సాయి కుమార్, వినోద్ కుమార్ కాంబోలో ఇది వరకు ఓ సినిమాను నిర్మించాను. నాకు సినిమాలంటే చాలా ఇష్టం. ఈ క్రమంలో నా స్నేహితుడు సతీష్ చెప్పిన ఓ పాయింట్ చాలా నచ్చింది. అదే జాతర కథ. సతీష్ బాబు ఈ జాతర కథను యథార్థ సంఘటనల ఆధారంగా రాసుకున్నారు. నాకు కథ చాలా నచ్చింది. అందుకే సినిమాను నిర్మించాను. చిత్తూరు జిల్లాలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ కథను సతీష్ బాబు రాశారు. 18 గ్రామాలకు కాపు కాసే దేవత.. చుట్టూ ఈ కథ తిరుగుతుంది. విజువల్ వండర్‌గా ఈ సినిమా ఉంటుంది. టెక్నికల్‌గా హై స్టాండర్డ్‌లో ఈ మూవీ ఉంటుంది. ప్రసాద్ కెమెరా వర్క్ అందరినీ మెస్మరైజ్ చేస్తుంది. సీజీ వర్క్ కూడా చక్కగా కుదిరింది. ప్రణవ్ అందించిన పాటలు, ఇచ్చిన ఆర్ఆర్ సినిమాకు ప్రాణంగా నిలుస్తుంది. జాతర చిత్రాన్ని మూడు షెడ్యూల్స్‌లో 73 రోజుల పాటు చిత్రీకరించాం. షూటింగ్ చేసినన్ని రోజులు వర్షం పడుతూనే వచ్చింది. కానీ ఎప్పుడూ షూటింగ్‌కు ఆటంకం కలగలేదు. అదంతా కూడా పాలేటమ్మ మహిమ అని నేను నమ్ముతాను. మాకు ఎక్కడా కూడా అంతరాయం కలగలేదు.

డిఫరెంట్ కంటెంట్ తో వెబ్ సిరీస్, సినిమాలతో ప్రేక్షకులను మెప్పిస్తోన్న వన్ అండ్ ఓన్లీ ఓటీటీ జీ5. ఈ మాధ్యమం నుంచి సరికొత్త వెబ్ సిరీస్ 'వికటకవి' నవంబర్ 28 నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌ను తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ చేయబోతున్నారు. నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్.ఆర్.టి.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్యాషనేట్ ప్రొడ్యూసర్ రామ్ తాళ్లూరి ఈ సిరీస్‌ను నిర్మించారు. ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహించారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌తో రూపొందుతోన్న మొట్ట మొదటి డిటెక్టివ్ వెబ్ సిరీస్ ఇదే కావటం విశేషం. తాజాగా మేకర్స్ ఈ సిరీస్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రముఖ యంగ్ హీరో విశ్వక్ సేన్ ఈ టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్‌ను గమనిస్తే.. హైదరాబాద్ విలీనం తర్వాత నల్లమల ప్రాంతంలోని 'అమరగిరి' అనే ప్రాంతాన్ని 30 ఏళ్లుగా ఓ శాపం పట్టి పీడిస్తుంటుంది. అమరగిరిలోని దేవతల గట్టుకి వెళ్లటానికి ప్రజలు భయపడుతుంటారు. దాన్ని దేవత శపించిన గ్రామమని అక్కడి ప్రజలు భావిస్తుంటారు. అయితే ఆ గ్రామానికి చెందిన ప్రొఫెసర్ మాత్రం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో పని చేస్తుంటాడు. అమరగిరిలో ఎవరూ చేదించలేని సమస్య ఉందని భావించి, దాని పరిష్కారానికి తన శిష్యుడైన రామకృష్ణను పంపిస్తాడు. అమరగిరి ప్రాంతానికి వెళ్లిన రామకృష్ణ ఏం చేస్తాడు.. అక్కడి సమస్యను ఎలా గుర్తిస్తాడు.. ఎలా పరిష్కరిస్తాడు.. అనే అంశాలను ఆసక్తికరంగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది.



## వికటకవి...దేవతల గట్టు శాపం ఏంటి?

## ఘాటుగా 'ఘాటి' ఫస్ట్ లుక్



క్వీన్ అనుష్క శెట్టి, క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడితో ఎక్సయిటింగ్ న్యూ ప్రాజెక్ట్ 'ఘాటి' కోసం మరోసారి కొలాబరేట్ అయ్యారు. యు.వి. క్రియేషన్స్ సమర్పణలో, రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించిన ఈ చిత్రం, బ్లాక్ బస్టర్ 'వేదం' తర్వాత అనుష్క, క్రిష్ కాంబినేషన్ లో వస్తున్న సెకండ్ మూవీ. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై అనుష్కకు ఇది నాలుగో సినిమా. అనుష్క పుట్టినరోజును సెలబ్రేట్ చేస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రివిల్ చేశారు. ఫస్ట్ లుక్ అనుష్క పాత్ర యొక్క స్టన్నింగ్ అండ్ రూత్ లెస్ అవతార్‌ను ప్రజెంట్ చేసింది. పోస్టర్‌లో, అనుష్క తల, చేతుల నుండి రక్తం కారుతున్నట్లు కనిపిస్తుంది, ఆమె నుదిటిపై బిందీతో, బంగా స్మోక్ చేస్తూ కనిపించడం స్టన్నింగ్ గా వుంది. కన్నీటి కళ్ళు, నోస్ రింగ్స్, ఆమె పాత్ర ఇంటెన్స్ ని తెలియజేస్తూ, పాత్రపై క్యురియాసిటీని క్రియేట్ చేశాయి. ఇమేజ్ లోని ప్రతి ఎలిమెంట్ కథానాయిక జీవితంలోని కఠినమైన కోణాలను లోతుగా అన్వేషించే ఇంటెన్స్ ఫిల్మ్ ని సూచిస్తున్నాయి. బ్లడ్ షేడ్స్, ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్, మనుగడ, పోరాటాన్ని అద్భుతంగా చూపిస్తున్నాయి. పోస్టర్ ఎమోషనలీ చార్జ్డ్, ఇంటెన్స్ జర్నీకి టోన్‌ని సెట్ చేస్తుంది. ఘాటీ గ్రిప్పింగ్ యాక్షన్ థ్రిల్లర్‌గా వుంటుంది, క్రిష్, అనుష్కను హై-ఆక్టేన్, యాక్షన్-ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్‌లో ప్రెజంట్ చేస్తున్నారు.

## హిట్ కోసం వెయిటింగ్



అయేషా ఖాన్..నార్త్ ఇండియన్ భామ ఈ భామ సోషల్ మీడియాలో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఆమె బాలవీర్ అనే సీరియల్ తో నటిగా కెరియర్ స్టార్ట్ చేసింది. తరువాత హిందీ బిగ్ బాస్ 17లో కంటెస్టెంట్ గా పార్టిసిపేట్ చేసింది. ఆ తరువాత అయేషా ఖాన్ కి మంచి ఇమేజ్ వచ్చింది. గ్లామర్ ఫోటోషూట్ లతో ఈ బ్యూటీ అందరికి చేరువ అయ్యింది. 'ముఖచిత్రం' సినిమాతో అయేషా ఖాన్ టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రంలో ఐటెం సాంగ్ తో అయేషా ఖాన్ మరింతగా అందరి దృష్టిని ఆకర్షించింది. శర్వానంద్ 'మనమే', దుల్కర్ సల్మాన్ 'లక్కీ భాస్కర్' సినిమాలలో కూడా అయేషా ఖాన్ నటించింది. ఈ బ్యూటీ హీరోయిన్ గా అదిరిపోయే ఒక కమర్షియల్ సక్సెస్ కోసం వెయిట్ చేస్తోంది. స్టార్ హీరోయిన్ అయ్యే ఫీచర్స్ అయేషా ఖాన్ కి పుష్కలంగా ఉన్నాయని ఆమెని ఫాలో అయ్యేవారు చెప్పే మాట. ఇదిలా ఉంటే ఈ బ్యూటీకి ఇన్ స్టాగ్రామ్ లో ఏకంగా 5.4 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. చాలా తక్కువ టైంలోనే అయేషా ఖాన్ ఈ స్థాయిలో ఫాలోవర్స్ ని సొంతం చేసుకోవడం విశేషం. రెగ్యులర్ గా ఈ అమ్మడు గ్లామర్ ఫోటోషూట్ లని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. అలాగే చక్కగా చీరకట్టులో మెస్మరైజ్ చేస్తుంటుంది. తాజాగా కాటన్ సారీలో సైడ్ లుక్ లో వంటగదిలో దిగిన ఫోటోలని అయేషా ఖాన్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.

ఈ ఫోటోలలో అయేషా ఖాన్ చాలా హోమ్లీగా ఉంది.

లుక్స్ కూడా ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.